
నీ మొదటి విజయం తరువాత
అలక్ష్యం ప్రదర్శించవద్దు.
ఎందుకంటే నీ రెండవ
ప్రయత్నంలో కనుక నువ్వు
ఓడిపోతే,
నీ మొదటి గెలుపు అదృష్టం
కొద్దీ వచ్చింది
అని చెప్పడానికి చాలా మంది
ఎదురుచూస్తూ ఉంటారు.
- A.P.J. అబ్దుల్ కలాం



ప్రజా చైతన్యమే...
# లక్ష్యం
తెలుగు దినపత్రిక
email : lakshyam2013@gmail.com
ఎడిటర్ ఇన్ చీఫ్ - మధుసూదనరావు చల్లా



మిత్రులందరికీ
శుభోదయం!!

లక్ష్యంపై ఉన్నంత శ్రద్ధాసక్తుల్ని,
లక్ష్య సాధనలో సైతం చూపించాలి,
విజయ రహస్యమంతా అదే.
-స్వామీ వివేకానందుడు



ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010
Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.
సంపుటి : 12 సంచిక : 175 శనివారం 02-08-2025 పేజీలు : 8 వెల :3/-



LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily,
Should be filled in Guntur Courts Only


## నేతన్నలకు చంద్రన్న గుడ్ న్యూస్



- ఈ నెల 7 నుంచి ఉచిత విద్యుత్ పథకానికి శ్రీకారం మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్లు ఉచితం
- ఏటా రూ.125 కోట్ల వ్యయం
- 65 వేల చేనేత కుటుంబాలకు లబ్ధి
- ఉచిత విద్యుత్ పథకం అమలుపై మంత్రి సవిత హర్షం నేతన్నలకు ఆర్థిక భరోసా కలిగించినందుకు సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు

2లో

## తన అవినీతిపై ప్రజల దృష్టి మళ్ళించేందుకే లిక్కర్ స్కాం



- చంద్రబాబుపై మండిపడ్డ వైయస్ఆర్‌సీపీ స్టేట్ కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి
- టీడీపీ హయాంలోనే అసలైన మద్యం అవినీతి
- ఫైళ్ళలో సంతకాలు చేసి అడ్డంగా దొరికిపోయిన చంద్రబాబు ఆ అంశం తప్పించుకునేందుకు వేసిన ఎత్తుగడే ఈ లిక్కర్ స్కాం సృష్టి
- పిట్టకథలు, కట్టుకథలతో లిక్కర్ స్కాం దర్యాప్తును సాగిస్తున్నారు
- ఎక్కడో దొరికన నోట్ల కట్టలకు లిక్కర్ స్కాంకు ముడిపెడుతున్నారు

2లో

## బి.ఎస్ ఎన్ ఎల్ - సరికొత్త ఫ్రీడమ్ ప్లాన్ కేవలం రూపాయికే



**గుంటూరు, ఆగస్టు 1(లక్ష్యం ప్రతినిధి) :** బి.యస్.యన్.యల్ సరికొత్త ఫ్రీడం ప్లాన్, కేవలం రూ.1 తో 30 రోజుల వ్యాలిడిటి, అపరిమిత కాలింగ్, రోజుకి 2 జిబి డేటా, రోజుకు 100 మెసేజిలు మరియు ఉచిత సిం కార్డు ఇవ్వబడుతుందని, ఎం.యన్.పి. వినియోగదారులకు కూడా ఈ ఆఫర్ వర్తిస్తుందని, కావున అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని భారత్ సంచార్ నిగం లిమిటెడ్ (బి.యస్.యన్.యల్) గుంటూరు బిజినెస్ ఏరియా ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ శ్రీ సప్పరపు శ్రీధర్ ఒక ప్రకటన లో తెలియచేశారు. సిమ్ కార్డు కావలసిన వారు దగ్గర లోని బి.యస్.యన్.యల్ సేవా కేంద్రాన్ని సంప్రదించవలసినదిగా కోరారు.




- కొత్తగా 1.09 లక్షల స్పౌజ్ పింఛన్లకు రూ.520 కోట్లు
- త్వరలో కడప స్టీల్‌ప్లాంట్ పనులు చేపడతాం...2029 నాటికి ఉత్పత్తి ప్రారంభిస్తాం
- జగన్ ఓ ఘరానా మోసగాడు
- మహిళలను బూతులు తిడితే మందలించాల్సింది పోయి... తిట్టమని ప్రోత్సహిస్తున్నాడు
- చెడగొట్టడానికి, పడగొట్టడానికే వైసీపీ ఉంది
- సొంత టీవీ, పత్రికలో తప్పుడు ప్రచారాలు
- జమ్మలమడుగు ప్రజావేదికలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేసిన సీఎం
- ప్రజావేదికకు ఆటోలో వెళ్లిన చంద్రబాబు

# మగ్గాలున్న చేనేతలకు ఉచిత విద్యుత్



**(జమ్మలమడుగు నుండి లక్ష్యం ప్రధాన ప్రతినిధి) :** చేనేతలకు చేయూతనిచ్చేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన చేశారు. మగ్గాలున్న చేనేతలకు ఉచిత విద్యుత్ పథకం అమలు నిర్ణయాన్ని వెల్లడించారు. శుక్రవారం కడప జిల్లా జమ్మలమడుగులో నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో సీఎం ఈ ప్రకటన చేశారు. పవర్ లూమ్స్ ఉన్నవారికి 500 యూనిట్లు, హ్యాండ్ లూమ్ ఉన్నవారికి 200 యూనిట్ల మేర విద్యుత్‌ను ఉచితంగా అందిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఈనెల 7వ తేదీన అంతర్జాతీయ చేనేత దినోత్సవం రోజు నుంచి ఈ పథకం అమల్లోకి రానున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరించడంతో పాటు పెట్టుబడుల కోసం ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను తన సింగపూర్ పర్యటన విశేషాలను చెప్పారు. ఇదే సమయంలో వైసీపీ విధానాలను ఎండగట్టారు.



## పర్యాటకంగా గండికోట అభివృద్ధికి మాస్టర్ ప్లాన్

- డిసెంబరు 26,27 తేదీల్లో గండికోట ఉత్సవాలు
- సాస్కి పథకం కింద గండికోట పర్యాటక ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన సీఎం
- రాష్ట్రవ్యాప్తంగా వేర్వేరు పర్యాటక ప్రాజెక్టులకు రూ.500 కోట్ల విలువైన ఒప్పందాలు
- గండికోటలో ఏపీ టూరిజం ఇన్వెస్టర్స్ మీట్ కు హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు

**(కడప జిల్లా/గండికోట నుండి లక్ష్యం ప్రధాన ప్రతినిధి):** పర్యాటకంగా గండికోట అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. శుక్రవారం గండికోట వద్ద ఆంధ్రప్రదేశ్ టూరిజం ఇన్వెస్టర్స్ మీట్ కు హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గండికోట ప్రాంతాన్ని యాంకర్ హబ్ గా అభివృద్ధి చేస్తున్నట్టు వివరించారు. ప్రకృతి వరప్రసాదంగా ఏర్పడిన గండికోట ప్రాంతం భారత్ గ్రాండ్ కాన్యన్ గా పేరొందిందని అన్నారు. దీంతో పాటు 13 శతాబ్దంలో కాకతీయులు నిర్మించి, ఆ తర్వాత విజయనగర రాజులు పాలించిన ఈ ప్రాంతం చారిత్రక సంపదకు ప్రతిరూపంగా ఉందని స్పష్టం చేశారు. గండికోట ప్రాంతాన్ని సాస్కి కింద రూ.78 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేసేందుకు ఈ ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. అద్భుతమైన పర్యాటక కేంద్రంగా గండికోటను

మిగతా 2లో

## 2026 జూన్ నాటికి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్

2లో



- ఈ నెల 15 కల్లా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహితంగా ఎపి సెక్రటేరియట్
- రాష్ట్ర పురపాలక & పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిఫల్ సెక్రటరీ ఎస్.సురేష్ కుమార్

## మాతా,శిశు మరణాలు సంభవించకుండా చర్యలు తీసుకోవాలి



2లో

## అక్కున చేర్చుకోవడం.. అక్కడికక్కడే ఆదేశాలు

2లో



- అవసరమైన పద్ధతులను అధ్యయనం చేస్తున్న మంత్రి నారాయణ
- సింగపూర్ లో పర్యటిస్తున్న మున్సిపల్ శాఖ మంత్రి
- సింగపూర్ లోని ఏఎల్ బీఏ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్‌ను పరిశీలించిన నారాయణ
- ప్లాస్టిక్ వ్యర్థాలు, ఈ - వేస్ట్ ను రీ సైక్లింగ్ ,ఇతర వ్యర్థాల నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే విధానాలను అధ్యయనం
- సింగపూర్ పోలీస్ ఫోర్స్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించిన మంత్రి
- రాత్రికి సింగపూర్ నుంచి మలేషియా బయలుదేరిన మంత్రి నారాయణ

## ప్రపంచస్థాయి రాజధానిగా అమరావతి



**సింగపూర్, ఆగస్టు 1 :** అమరావతిని అంతర్జాతీయ స్థాయి నగరంగా నిర్మించేలా అవసరమైన పద్ధతులపై అధ్యయనం రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగురు నారాయణ చేస్తున్నారు. గత ఆరు రోజులుగా సింగపూర్ లో పర్యటిస్తున్న మంత్రి నారాయణ. వివిధ నిర్మాణాలు, ప్రాజెక్ట్ లను అధ్యయనం చేయడంతో పాటు పలువురు ప్రముఖులతో సమావేశమవుతున్నారు. శుక్రవారం ఉదయం సింగపూర్ లోని ఏ ఎల్ బీ ఏ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ ను సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబుతో కలిసి మంత్రి నారాయణ పరిశీలించారు. ఈ ప్లాంట్ లో ఘన వ్యర్థాలను వివిధ రూపాలుగా మార్చనున్నారు. ఇళ్లు, పరిశ్రమల నుంచి సేకరించిన ఘన వ్యర్థాలను అధునాతన టెక్నాలజీతో తయారుచేసిన వాహనాల్లో ఈ ప్లాంట్ కు తరలిస్తారు. ఇక్కడ ప్లాస్టిక్ రీసైక్లింగ్‌తో పాటు ఎలక్ట్రానిక్

మిగతా 2లో

ప్రజా చైతన్యమే...

లక్ష్యం

తెలుగు దినపత్రిక

శనివారం 02 ఆగస్టు 2025

# వితంతువులకు నూతన పింఛన్లు పంపిణీ



**తెనాలి ఆగస్టు01(లక్ష్యం న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కుటుంబంలో వ్యక్తి మరణించినచో ఆ వ్యక్తి యొక్క పెన్షన్ను వారి భార్యకి బదలీ చేయడం జరుగుతున్న నేపద్యంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా రూరల్ మండలం అంగలకుదురు గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం నందు గ్రామ ప్రెసిడెంట్ వూసరపు రాజలక్ష్మి,వైస్ ప్రెసిడెంట్ కనగాల నాగభూషణం, భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కటారి వాసుదేవ నాయుడు, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కనగాల శ్రీనివాసరావు, రూరల్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు కడియాల నంద కిషోర్, ఊరిటి శ్రీనివాస్, నలుకుర్తి అశోక్, ఎం వీరయ్య, పంచాయతీ సెక్రటరీ అనిల్ తదితరులు పాల్గొని 24 మందికి నూతనంగా పెన్షన్లు అందించడం జరిగినది ఈ కార్యక్రమం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేసి మా జీవితాల్లో వెలుగులు నింపినందుకు కూటమి ప్రభుత్వానికి ఇటు గ్రామ నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే మండలంలోని జగ్గడిగుంటపాలెంలో నూతన పింఛన్లను తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు కాటం రవికుమార్ ఆధ్వర్యంలో పెన్షన్లు లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు. అలాగే పెదరావూరు పంచాయతీ పరిధిలో 16 మందికి నూతన పెన్షన్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కారుమంచి రమాదేవి. పంచాయతీ కార్యదర్శి పి. దానయ్య, జాస్తి సురేంద్ర, కారుమంచి శ్రీనివాస్, డి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ ఫలితాల్లో అర్హత సాధించిన వారికి అభినందనలు

- హోంమంత్రి అనిత



**మంగళగిరి ఆగస్టు 01(లక్ష్యం న్యూస్) :** రాష్ట్రంలో 6, 100 పోలీస్ కానిస్టేబుళ్ల పోస్టుల భర్తీకి సంబంధించి ఫలితాలను డీజీపీ కార్యాలయంలో విడుదల చేయడం జరిగిందని హోంమంత్రి అనిత తెలిపారు. 168 మార్కులతో ప్రథమ స్థానంలో గండి నానాజీ, 159 మార్కులతో రెండవ స్థానంలో రమ్య మాధురి, మూడో స్థానంలో 144.5 మార్కులతో మెరుగు అచ్యుతరావు నిలిచారు. తుది ఫలితాల్లో అర్హత సాధించిన వారికి హోంమంత్రి అనిత అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఆర్.కే.మీనా పాల్గొన్నారు.

# రాములమ్మ పార్థివదేహానికి నివాళులర్పించిన మర్రి రాజశేఖర్



**చిలకలూరిపేట ఆగస్టు 1( లక్ష్యం న్యూస్):** పట్టణంలోని మర్రి రాజశేఖర్ నగర్ (వేలూరు డొంక) వాస్తవ్యులు రిటైర్డ్ ఉద్యోగి గుడికందుల బాలకోటయ్య సతీమణి రాములమ్మ స్వర్గస్తులైనారు. ఈ విషయం తెలుసుకొని వారి స్వగృహం వద్ద ఉన్న పార్థివ దేహానికి శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించరు. వారి వెంట మాజీ కౌన్సిలర్ సాతులూరి దేవికుమారి , సాతులూరి కోటి , దార్ల ఏలియా , చుక్కా దేవిడ్ ,పబ్బతి దాసు తదితరులున్నారు.

# మలేరియా వ్యాది నివారణకు చర్యలు...

- బావులు, చెరువులలో గంబూసియా చేపల పిల్లలను వదిలిన ఆరోగ్య సిబ్బంది.



**యడ్లపాడు జులై 31 (లక్ష్యం న్యూస్):** మండలపరిధిలోని యడ్లపాడు, మైదవోలు, జగ్గాపురం గ్రామాలలోని బావులు మరియు చెరువులలో మలేరియా వ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగాగంబూసియా చేపల పిల్లలను వదిలే కార్యక్రమం గురువారం నిర్వహించరు. దోమల లార్వాలను తినే లక్షణం కలిగిన ఈ చేపలు దోమల పెరుగుదలను నియంత్రించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని,ఈ చేపలు నీటిలో పెరిగే దోమల లార్వాను తినడం ద్వారా మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధుల వ్యాప్తిని తగ్గించడంలో సహాయపడతాయని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. పి. భరద్వాజ అన్నారు. వైద్యాధికారి డా.పి.భరద్వాజ, మండలసామాజిక ఆరోగ్య అధికారి ఎస్.పున్నారావు, ఆరోగ్య పర్యవేక్షకులు వి.రాజశేఖర్, ఆరోగ్య కార్యకర్త ఎస్.కె.రిజ్వాన్ బాషా, ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇటువంటి కార్యక్రమాలు ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటంలో సహాయ పడతాయని ఆయా గ్రామాల ప్రజలు అన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బందిని వారు అభినందించారు.

# వైసీపీ ప్రభుత్వం నిలిపివేసిన రాజధాని

# రైతు కూలీ పెన్షన్లను కూటమి ప్రభుత్వం మంజూరు చేసింది

- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన రాజధాని రైతులు
- ఈ ఘనత మంత్రి నారా లోకేష్ కె దక్కుతుంది
- కృష్ణయపాలెం గ్రామ టిడిపి అధ్యక్షులు ఆవల రవి కిరణ్





**మంగళగిరి ఆగస్టు 01(లక్ష్యం న్యూస్) :** గత వైసిపి ప్రభుత్వం రాజధాని రైతు కూలీ పెన్షన్లను నిలిపివేసిందని ఆ పెన్షన్లను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంజూరు చేసిందని కృష్ణాయ పాలెం గ్రామ టిడిపి అధ్యక్షులు ఆవల రవి కిరణ్ అన్నారు. రాజధాని ప్రాంత రైతు కూలీలకు పెన్షన్లు మంజూరైన నేపథ్యంలో ఆయన హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం కృష్ణయపాలెం గ్రామంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు అనంతరం ఆవల రవి కిరణ్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం రాజధాని ప్రాంతం పై అక్కస్సుతో రైతు కూలీల పెన్షన్లను నిలిపివేసిందని ఆయన విమర్శించారు.
దీనిపై రైతు కూలీలు ఆగ్రహం వ్యక్తం చేశారని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్లను యధావిధిగా కొనసాగిస్తామని అప్పట్లో ఇచ్చిన మాటకు కట్టుబడి పెన్షన్లను మంజూరు చేయటం జరిగిందని ఆయన తెలిపారు. తాజాగా రైతు కూలీలకు పెన్షన్లు మంజూరుపై రైతు కూలీలు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రి నారా లోకేష్ లకు కృతజ్ఞతలు తెలుపుతున్నారని కొనియాడారు. అమరావతిని కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని అభివృద్ధి చేస్తుందని ఆవల రవికిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఈపూరి పెద్దబ్బాయి, మంగళగిరి నియోజకవర్గ మహిళా ప్రధాన కార్యదర్శి మంచికలపూడి వైష్ణవి, మంగళగిరి మండలం రైతు ప్రధాన కార్యదర్శి తోట సాంబయ్య, మంగళగిరి మండల తెలుగు యువత అధ్యక్షులు ఈపూరి జయకృష్ణ, ఈపూరి రాజు,ఈపూరి బెనర్జీ,కట్టెపోగు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# మంగళగిరి తాడేపల్లి పరిధిలో కొత్తగా అమలైన 250 వితంతు పెన్షన్లు

-12వ సచివాలయ పరిధిలో అమలైన 11 మందికి స్వయంగా పంపిణీ చేసిన మున్సిపల్ అధికారులు టిడిపి నాయకులు

- తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు



**మంగళగిరి ఆగస్టు 01(లక్ష్యం న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మంగళగిరి తాడేపల్లి పరిధిలో ప్రతి నెల ఒకటో తేదీ ఉదయం ఆరు గంటలకే 13వేల పెన్షన్లను పంపిణీ చేయడం జరుగుతుందని కమిషనర్ ఆలిం భాష తెలిపారు. మంగళగిరిలోని రత్నాల చెరువులో ఈరోజు ఉదయం 6.30 నిమిషాలకు నూతనంగా అమలైన వితంతు పెన్షన్లను కమిషనర్ ఆలిం భాష , అడిషనల్ కమిషనర్ కే శకుంతల,టిటిడి బోర్డు మెంబర్ తమ్మిశెట్టి జానకి దేవి, మంగళగిరి టిడిపి పట్టణ అధ్యక్షులు పడవల మహేష్, స్వయంగా 11 మందికి పెన్షన్లను అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ ఆలిం భాష మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మంగళగిరి తాడేపల్లి పరిధిలో ప్రతి నెల ఉదయం 6 గంటలకే పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. అలాగే నియోజకవర్గంలో కొత్తగా 250 వితంతువు పెన్షన్లు అమలు అవ్వగా రత్నాల చెరువులో ఉన్న 11 మందికి స్వయంగా పెన్షన్లను అందించడం జరిగిందని అన్నారు. టిటిడి బోర్డు మెంబర్ తమ్మిశెట్టి జానకి దేవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల ఒకటో తేదీన అందిస్తున్న వృద్ధాప్య, వితంతు పెన్షన్లు, తమకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలియజేసినట్లు చెప్పారు. అనంతరం పట్టణ అధ్యక్షులు పడవల మహేష్ మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి పెద్ద కొడుకునై ఆదుకుంటానని చెప్పిన మాటకు కట్టుబడిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 2019 నుండి పెండింగ్లో ఉన్న వితంతు పెన్షన్లను ఈ నెల నుండి ప్రభుత్వం అమలు చేస్తుందని చెప్పారు. మంగళగిరి తాడేపల్లి పరిధిలో 250 కొత్త పెన్షన్లు అమలు అవ్వగా 12వ సచివాలయం పరిధిలో అమలైన 11 కొత్త పెన్షన్లను మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో మున్సిపల్ అధికారులు టిడిపి నాయకులు స్వయంగా అందజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# గిద్దలూరు పట్టణంలో లబ్ధిదారులకు స్పౌజ్ ఫించన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ముత్తుముల

- రాష్ట్రంలో కొత్తగా 1.9 లక్షల మందికి స్పౌజ్ పింఛన్లు ఇచ్చాం
- గత 5 ఏళ్ల వైసీపీ పాలనలో భర్త చనిపోయిన ఒక్క మహిళకు స్పౌజ్ ఫించన్ ఇవ్వలేదు
- 2 నెలలు పెన్షన్ తీసుకోకపోయినా 3వ నెల అన్నీ కలిపి ఇస్తున్నాం
- రేపు రైతుల ఖాతాల్లో అన్నదాత సుఖీభవ
- ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం
- 15 రోజుల వ్యవధిలోనే రెండు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం
- గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి

**గిద్దలూరు ఆగస్టు 01 (లక్ష్యం న్యూస్) :** లక్షల కోట్లు అప్పులు చేసి సంక్షేమ పథకాలు అమలు చేశామని మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి అనడం హాస్యాస్పదమని ప్రకాశం జిల్లా గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి అన్నారు. గిద్దలూరు మున్సిపల్ కార్యాలయంలో స్పౌజ్ పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పెన్షన్లు పంపిణీ చేశారు. భర్తను కోల్పోయి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న మహిళలకు కూటమి ప్రభుత్వం పెన్షన్లు అందించడం జరిగిందన్నారు. గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలో ఇప్పటి వరకు 56 మంది ఒంటరి మహిళలకు పెన్షన్లు అందించామని భవిష్యత్తులో పెన్షన్ తీసుకుంటూ మృతి చెందిన వ్యక్తి భార్యకు మరుసటి నెల నుంచే పెన్షన్ అందించే కార్యక్రమం ప్రభుత్వం చేపట్టబోతుందన్నారు. మహిళలకు దీపం పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్లు , తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి విద్యార్థికి 15000 వేలు ఆగస్టు 15 నుంచి రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించబోతున్నామని అలానే దర్శిలో ఈనెల రెండవ తేదీన అన్నదాత సుఖీభవ పథకం సీఎం చంద్రబాబు ప్రారంభించబోతున్నారని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలందరూ ఆనందంగా ఉన్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో గిద్దలూరు మున్సిపల్ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య యాదవ్, మున్సిపల్ ఏఈ కిరణ్ పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశా వలి, పట్టణ కౌన్సిలర్లు, పట్టణ నాయకులు, మహిళా కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు..

# చంద్రబాబు ప్రభుత్వం ప్రజలకు మంచే చేస్తుంది తప్ప.. మోసం చేయదు : ప్రత్తిపాటి

- గతంలో పాడిఆవు వంటి ప్రభుత్వాన్ని కాదనుకొని సమస్యలు కొని తెచ్చుకున్నారు: ప్రత్తిపాటి
- కూటమిప్రభుత్వం ఎక్కువ కాలం అధికారంలో ఉంటేనే ప్రజల ఆశలు నెరవేరతాయి : ప్రత్తిపాటి.
- పట్టణంలోని పలువార్డుల్లో సుపరిపాలనలో తొలిఅడుగులో పాల్గొన్న ప్రత్తిపాటి.

**చిలకలూరిపేట ఆగస్టు 01(లక్ష్యం న్యూస్) :** దోపిడీ విధ్వంసం తప్ప, ఐదేళ్ల రాష్ట్రానికి, ప్రజలకు ఏమీ చేయనివారు సిగ్గులేకుండా, ప్రజలకు మంచి చేస్తున్న ప్రభుత్వంపై బుద్ధిలేని విమర్శలు చేస్తున్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆగ్రహం వ్యక్తంచేశారు.

**సుపరిపాలనలో తొలి అడుగు :** ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా ప్రత్తిపాటి పట్టణంలోని 32, 36, 37 వార్డుల్లో పర్యటించి, ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ప్రజలిచ్చిన అర్జీలు స్వీకరించి, వారి సమస్యలు తెలుసుకున్న అనంతరం ప్రత్తిపాటి మాట్లాడారు.

**గత పాలకుల దోపిడీ, అవినీతివల్లే పథకాల అమల్లో జాప్యం**

ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను కూటమిప్రభుత్వమే పరిష్కరించిందన్న ప్రత్తిపాటి, వార్డుల్లో చెత్తసేకరణ, వీధిదీపాల ఏర్పాటు, రోడ్లు.. డ్రైన్ల నిర్మాణం వంటి పనులు ఏడాదినుంచి చురుగ్గా సాగుతున్నాయన్నారు. ఇంటి స్థలం లేని వారికి ప్రభుత్వమే త్వరలో ఉచితంగా స్థలం కేటాయిస్తుందన్న ప్రత్తిపాటి, టిడ్కో ఇళ్లు పొందిన వారు వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. చంద్రబాబు ప్రభుత్వం ప్రజలకు తప్పక మంచే చేస్తుందన్న ప్రత్తిపాటి..ఆర్థిక సమస్యల వల్లే కొన్నిపథకాల అమల్లో జాప్యం జరుగుతోందన్నారు. గతపాలకుల దోపిడీ, అవినీతి ప్రభావం నుంచి రాష్ట్రం బయటపడాలన్నా, ప్రజల జీవితాలు ఆర్థికంగా బాగుపడాలన్నా కూటమిప్రభుత్వమే ఎక్కువ కాలం అధికారంలో ఉండాలని ప్రత్తిపాటి తెలిపారు. తమకోసం ఎవరు బాగా పనిచేశారో...చేస్తున్నారో ప్రజలు చిత్తశుద్ధితో ఆలోచించాలన్నారు. గతంలో కూడా మాయమాటలు నమ్మి పాడిఆవు వంటి ప్రభుత్వాన్ని వద్దనుకొని పెద్ద తప్పుచేశారని, భవిష్యత్ లో అలాంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకోకుండా ప్రజలు దూరదృష్టితో నిర్ణయాలు తీసుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. త్వరలో పట్టణంలో నిర్వహించబోయే జాబ్ మేళాను నిరుద్యోగయువత సద్వినియోగం చేసుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, వైస్ చైర్మన్ పిల్లి కోటి, రాష్ట్ర నాయకులు ఇనగంటి జగదీష్, పట్టణ అధ్యక్షులు సమద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమలా రవి, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కందుల రమణ, మున్సిపల్ డి.ఈ రహీమ్ , క్లస్టర్ ఇంచార్జి, యూనిట్ ఇంచార్జి లు, తెలుగు మహిళ నాయకులు, వార్డు కౌన్సిలర్ లు, వార్డు అధ్యక్ష కార్యదర్శులు , ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వితంతువులకు నూతన పెన్షన్ల పంపిణీ





**కొల్లిపర ఆగస్టు 1(లక్ష్యం న్యూస్) :** మండలంలోని వల్లభాపురం,శివలూరు గ్రామలలో శుక్రవారం వితంతువులకు నూతన పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ వంగా సాంబి రెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు లంకిరెడ్డి రామకృష్ణారెడ్డి, బోట్ట శ్రీరాముల రెడ్డి, కొమ్మారెడ్డి గోపిరెడ్డి, ఆరిగ పూర్ణచంద్రారెడ్డి, కొండా జయప్రకాశ్ రెడ్డి, కొండా కృష్ణారెడ్డి, పిల్లి సునీల్ కుమార్, తలకాయల రవికుమార్, పఠావంతులు శేషగిరిరావు కరేటి గోపి ఆంజనేయులు పాల్గొని నూతన పెన్షన్లను లబ్ధిదారులకు అందజేశారు.

# ప్రాతూరు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం



**మంగళగిరి తాడేపల్లి ఆగస్టు 01(లక్ష్యం న్యూస్) :** గౌరవనీయులు, రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రివర్యులు మరియు మంగళగిరి నియోజకవర్గ శాసనసభ సభ్యులు శ్రీ నారా లోకేష్ గారి ఆదేశానుసారం.శుక్రవారం ఉదయం 8 గంటలకు ప్రాతూరు గ్రామంలోని కొత్తగా వచ్చిన ఏడు"ఎన్టీఆర్ భరోసా పెన్షన్ "ఇంటింటికి వెళ్లి లబ్ధిదారునికి పెన్షన్ నగదు అందజేశారు ఈ కార్యక్రమంలో ప్రాతూరు గ్రామ టీడీపీ పార్టీ అధ్యక్షులు అరవపల్లి శ్రీనివాస్,సచివాలయం సిబ్బంది మరియు టిడిపి,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ హెడ్ కానిస్టేబుల్ మంగమ్మకి

# ఆత్మీయ వీడ్కోలు పలికిన పోలీస్ సిబ్బంది

◆ సంపూర్ణ ఆరోగ్యంతో ఉద్యోగ విరమణ చెందడం అదృష్టం - జిల్లా ఎస్పీ కంచి.శ్రీనివాస రావు ఐపిఎస్., ◆ నరసరావు పేట 1వ పట్టణ పోలీస్ స్టేషన్ నందు పని చేస్తూ ఉద్యోగ విరమణ చేసినటువంటి WHC 2174 కే.మంగమ్మ కి ఆత్మీయ వీడ్కోలు పలికిన పల్నాడు జిల్లా ఎస్పి



**నరసరావుపేట ఆగస్టు 1 (లక్ష్యం న్యూస్) :** సుదీర్ఘకాలం పాటు పోలీస్ శాఖ లో అత్యున్నత సేవలు అందించి, సంపూర్ణ ఆరోగ్యంతో నేడు పదవీ విరమణ చేసినటువంటి డబ్ల్యూహెచ్సి 2174 %ఖ%. మంగమ్మ గారిని పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు, ఐపీఎస్ జిల్లా పోలీస్ కార్యాలయం నందు నందు ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికారు కే.మంగమ్మ ని శాలువాలు ,పూలదండలతో సత్కరించి వారి కుటుంబ సభ్యులు, సిబ్బంది సమక్షంలో ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఎస్పీ మాట్లాడుతూ కుటుంబంతో కంటే పోలీస్ శాఖ లోకి ప్రవేశించిన నాటి నుండి నేటి వరకు అహర్నిశలు ప్రజాక్షేమం కోసం కృషి చేసి, గౌరవ ప్రదంగా, మర్యాద పూర్వంగా పదవి విరమణ పొందడం అదృష్టమన్నారు ఇలా పదవీ విరమణ పొందడం బాధగానే ఉంటుందని, జీవితంలో ఉద్యోగం అన్న తరువాత పదవి విరమణ పొందడం కూడా ఉంటుందని, ఉద్యోగంలో మొదటి రోజు ఎలా సంతోషంగా ఉంటామో చివరి రోజున కూడా అంతే ఉత్సాహంగా ఉండాలని తెలిపారు సెలవులు ఉన్నా తీసుకోలేని పరిస్థితిలో కూడా డ్యూటీ చేస్తూ బంధాలకు, అనుబంధాలకు, ముఖ్యమైన కార్యక్రమాలకు దూరమై, ఎన్నో భాధలు, బాధ్యతలు ఉన్నా అన్నిటిని మరిచిపోయి పోలీస్ ఉద్యోగాన్ని ప్రతి క్షణం ఒక ఛాలెంజ్ గా తీసుకొని ఈ పోలీస్ వ్యవస్థకు మంచి సేవలు అందించిన మిమ్మల్ని డిపార్టుమెంటు మరిచిపోదని తెలిపారు పదవి విరమణ పొందిన తరువాత మీ కుటుంభ సభ్యులతో మిగిలిన శేష జీవితాన్ని సుఖ సంతోషాలతో గడుపుతారని ఆశిస్తున్నాను అన్నారు పదవి విరమణ పొందిన తరువాత కూడా మీకు ఏదైనా సమస్యలు వస్తే పోలీస్ శాఖ తలుపులు ఎప్పుడూ తెరిచే వుంటుందని మీ సమస్యలను పరిష్కరించడంలో ముందు ఉంటామని,మిగిలిన మీ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో బంధు మిత్రులతో ఆనందమయంగా గడపాలని, ఆరోగ్యం విషయంలో శ్రద్ధ కనబరచాలని, సూచించారు. అలాగే పదవీ విరమణ చెందుతున్న సిబ్బంది యొక్క కుటుంబ వివరాలను, పిల్లల చదువుల ,ఉద్యోగ స్థితిగతులను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ %జీ.ఎ% సంతోష్, %ూా=% అడిషనల్ ఎస్పీ వి. సత్తి రాజు, వెల్ఫేర్ %=× ా%.గోపీనాథ్,%ఱజ=దీ% సిఐ యం.శ్రీనివాస రావు,మహిళా పోలీస్ స్టేషన్ %ఎఱ% సుభాషిణి,%ఱజ=దీ% ఎస్సై లు,పల్నాడు జిల్లా పోలీస్ యూనియన్ ప్రెసిడెంట్ టీ.మాణిక్యాల రావు మరియు %ఱజ=దీ% సిబ్బంది, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## చిరు వ్యాపారుల షాపులను తొలగించొద్దు కార్పోరేటర్ జగన్

### మున్సిపల్ అధికారులకు సూచించిన కార్పోరేటర్..



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 01 (లక్ష్యం ప్రతినిధి:) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జగద్గిరిగుట్ట డివిజన్, రాజీవ్ గృహకల్ప సముదాయానికి సంబందించిన చిరు వ్యాపారులు తమ జీవనోపాధి కోసం ఏర్పాటు చేసుకున్న చిన్న చిన్న వ్యాపార (డబ్బాలు) షాపులను తొలగించొద్దని శుక్రవారం స్థానిక కార్పోరేటర్ కొలుకుల జగన్ తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ... గత 15 సంవత్సరాలుగా రాజీవ్ గృహకల్ప సముదాయానికి సంబంధించిన ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ కుటుంబాలకు చెందిన నిరుపేదలు రాజీవ్ గృహకల్ప స్థలం సర్వేనెంబర్ 348/1 లో వార్డ్ కార్యాలయం పక్కన, మసీదుకు ఎదురుగా గల స్థలంలో తమ జీవనోపాధి కోసం చిన్న చిన్న వ్యాపార (డబ్బాలు) షాపులను ఏర్పాటు చేసుకొని చిరు వ్యాపారాలు చేసుకుంటూ తమ కుటుంబాలను పోసించుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారన్నారు. కాని ప్రస్తుతం జిహెచ్ఎంసి అధికారులు షాపులకు ఇబ్బంది కలుగకుండా చేపట్టిన ప్రహరీ గోడ నిర్మాణపనులను అర్ధాంతరంగా ప్లాన్ మార్చి (డబ్బాలు) షాపులను తొలగించి ప్రహరీ గోడ నిర్మించే ప్రయత్నం చేస్తున్నందున ఆలా తొలగిస్తే చిరువ్యాపారులు తమ జీవనోపాధి కోల్పోయి వారి కుటుంబాలు రోడ్డునపడే పరిస్థితి నెలకొంటుందన్నారు. కాబట్టి అట్టి పనులను వెంటనే నిలిపివేసి, చిరువ్యాపారుల(డబ్బాలు) షాపులను తొలగించకుండా వారికి ఎలాంటి ఇబ్బంది కలుగకుండా ఎధావిధిగా గత ప్లాన్ ప్రకారం నిర్మిస్తున్న ప్రహరీగోడా పనులను కొనసాగించాలని అధికారులకు సూచించారు.చిరు వ్యాపారాలను యెధావిధిగా కొనసాగించుకుని తమ జీవనాన్ని కొనసాగించుకునే విధంగా మునిసిపల్ అధికారులు సహకరించాలని కోరారు. అందుకు మున్సిపల్ అధికారులు సానుకూలంగా స్పందించి తప్పకుండా చిరువ్యాపారులకు ఇబ్బంది కలుగకుండా వారి (డబ్బాల) షాపుల వెనకనుండి గత ప్లాన్ ప్రకారం ప్రహరీ గోడ నిర్మిస్తామని, వారికి న్యాయం జరిగేవిదంగా చూస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్జీకే నాయకులు, సంక్షేమ సంఘం నాయకులు, చిరువ్యాపారులు ధర్మారపు అంజయ్య, భాన్సాడ వెంకటేష్, నాగభూషణం, ఇస్తారీ, నర్సింహా, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ ఆలోచనలు ప్రజాభిప్రాయానికి విరుద్ధంగా ఉన్నాయి : ప్రత్తిపాటి

- విద్వేషం, విధ్వంసం, విచ్చలవిడి దోపిడీ కూడిన జగన్ పాలనను ప్రజలు మరలా భరించడానికి సిద్ధంగా లేరు : ప్రత్తిపాటి,
- చంద్రబాబు సంక్షేమపథంతో దిక్కుతోచకే వైసీపీ కుట్ర రాజకీయాలు చేస్తోంది : ప్రత్తిపాటి



**చిలకలూరిపేట ఆగస్టు1(లక్ష్యం న్యూస్) :** ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఉన్నతాశయాలు, ఆలోచనలకు తగినట్టుగా చంద్రబాబు నాయకత్వంలోని కూటమిప్రభుత్వమే సుదీర్ఘకాలం అధికారంలో ఉంటుందని, అప్పుడే పేదల ఆర్థిక ఉన్నతితోపాటు, రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు.పేదల సేవలో భాగంగా పట్టణంలోని 6, 13 వార్డులతో పాటు, గోవిందాపురం, కమ్మవారిపాలెం గ్రామాల్లో శుక్రవారం ప్రత్తిపాటి ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి పేదలతో మాట్లాడి, వారికి పింఛన్లు ఇచ్చిన అనంతరం 6వ వార్డులో విలేకరులతో మాట్లాడారు.

**64 లక్షలమందికి రూ.34వేలకోట్ల పింఛన్లు అందిస్తున్న ఏకైక నాయకుడు చంద్రబాబే**

దేశంలోనే గొప్ప సంక్షేమ ప్రభుత్వంగా కూటమిప్రభుత్వం పేరు గడించిందని ప్రత్తిపాటి చెప్పారు. వివిధ కేటగిరీల్లో కేవలం సామాజిక పింఛన్ల కింద కూటమిప్రభుత్వం ఏటా రూ.34 వేల కోట్లు లబ్ధిదారులకు అందిస్తోందన్నారు. రూ.4వేలు, రూ.6వేలు, రూ.10వేలు, రూ.15వేల చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 64లక్షల కుటుంబాలకు పింఛన్ల పంపిణీ జరుగుతోందన్నారు. చిలకలూరిపేట పట్టణంలోనే రూ.4కోట్లు, రూరల్ ప్రాంతాలు కలిపి సుమారు రూ.10కోట్లవరకు ప్రతినెలా పింఛన్లు అందిస్తున్నామన్నారు. జగన్ హాయాంలో భర్తలను పోగోట్టుకున్న భార్యలకు ఆనాడు ప్రభుత్వం ఎలాంటి సాయం చేయలేదన్న ప్రత్తిపాటి, అప్పటినుంచి ఇప్పటివరకు రాష్ట్రంలో పింఛన్లకు అర్హులైన 1,09,000 మంది వితంతువులకు కూటమిప్రభుత్వం పింఛన్లు మంజూరు చేసిందన్నారు. పింఛన్లవల్ల లక్షల కుటుంబాలు సంతోషంగా ముందుకు సాగుతున్నాయన్నారు.

**విద్వేషం, విధ్వంసం, విచ్చలవిడి దోపిడీతో కూడిన జగన్ అరాచక పాలనను ప్రజలు మరలా ఎప్పటికీ కోరుకోరు**

ప్రజల ఆలోచనలు, అభిప్రాయాలకు విరుద్ధంగా జగన్ వ్యవహరిస్తున్నారన్న ప్రత్తిపాటి, పరామర్శల ముసుగులో జగన్ కావాలనే శవరాజకీయాలు చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు సంక్షేమపథంతో వైసీపికి దిక్కుతోచకే రాష్ట్రంలో కుట్రలు, కుతంత్రాలకు ప్రణాళికలు రచిస్తోందన్నారు. జగన్ ఆలోచనలు.. ప్రవర్తనను భరించిన ప్రజలు విసిగి వేసారిపోయారన్న ప్రత్తిపాటి, వారి ఆలోచనలకు భిన్నంగా వ్యవహరిస్తున్న ఆయన వైఖరిని వారు అంగీకరించడం లేదన్నారు.

విద్వేషం, విధ్వంసం.. విచ్చలవిడిదోపిడీయే లక్ష్యంగా సాగించిన జగన్ అరాచక పాలనను మరలా అంగీకరించడానికి ప్రజలు సిద్ధంగా లేరని ప్రత్తిపాటి తేల్చిచెప్పారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయ కర్త నెల్లూరి సదాశివరావు, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మార్కెట్ యార్డ్ చైర్మన్ టీడీపీ కరీముల్లా, వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు , పట్టణ అధ్యక్షులు సమద్ ఖాన్, రూరల్ మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమలా రవి, గౌడ్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, మున్సిపల్ కౌన్సిలర్లు, క్లస్టర్, యూనిట్ , గ్రామ, వార్డు ప్రెసిడెంట్ సెక్రటరీలు, టీడీపీ నాయకులు కార్యకర్తలు తదితరులున్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో ఏపీ అభివృద్ధి

### - మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్



**బాపట్ల ఆగస్ట్1(లక్ష్యంన్యూస్ ) :** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని, అధికనిధులు కేటాయించి రాష్ట్రానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నారని మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు. శుక్రవారం స్థానిక భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ నేతృత్వంలో జరుగుతున్న సారథ్యం కార్యక్రమం పై ఆయన వివరించారు. ఈ సందర్భంగా అన్నం సతీష్ మాట్లాడుతూ యువ నాయకుడు పివిఎన్ మాధవ్ ను రాష్ట్ర అధ్యక్షుడిగా ఎంపిక చేసుకోవడం శుభ పరిమాణం అన్నారు. ఆయన నేతృత్వంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్రంలో పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందడంతో పాటు నూతన ఉత్తేజానికి నిదర్శంగా పనిచేస్తున్నారన్నారు. సారథ్యం కార్యక్రమంలో భాగంగా ఈ నెల ఆరో తారీకు రాష్ట్ర అధ్యక్షుడు బాపట్ల కు వస్తున్నారని, దేశం కోసం ప్రాణాలర్పించిన సైనికుల కుటుంబాలను, ప్రముఖుల కుటుంబాలను పరామర్శిస్తారు అన్నారు. పెద్ద ఎత్తున జరిగే ఈ కార్యక్రమానికి జిల్లాలో ఉన్న భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనే విజయవంతం చేయాలన్నారు. ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కలగాలంటే అది భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమని ప్రతి ఒక్కరూ బిజెపి పార్టీలో చేరాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. దేశంలో మూడు పర్యాయాలు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి భారతదేశాన్ని అగ్రరాజ్యాలతో సమాన స్థాయిగా తీసుకువెళ్లిన గొప్ప వ్యక్తి నరేంద్ర మోడీ అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో రానున్న రోజుల్లో మాధవ్ అన్ని విధాల పార్టీకి సముచిత స్థానం కల్పించి అన్ని రాష్ట్రాలలో ఏపీకి ఒక ప్రాధాన్యత తీసుకువస్తారన్నారు. నీతి,నిజాయితీ,విలువలు కలిగిన పార్టీగా బిజెపి నడుస్తుందని ప్రతి కార్యకర్తకు ప్రాముఖ్యత కలగాలంటే బిజెపితోనే సాధ్యపడుతుందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 14 నెలలలో రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున సహాయ సహకారాలు అందించి రాష్ట్ర అభివృద్ధికి పూర్తిస్థాయిలో తోడ్పాటు అందిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు బంగారు బాబు,ఇస్క సునీల్, యార్లగడ్డ లక్ష్మీనారాయణ, కొట్ర రామకృష్ణ, జగన్నాథ శాస్త్రి, కాట్రగడ్డ శ్రీనివాసరావు మణి యాదవ్,కొండారెడ్డి అనిల్, బాబు నాగేంద్ర, తిలక్, బి కృష్ణ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కళ్ళజోళ్ళు పంపిణీ



**తెనాలి ఆగస్టు01(లక్ష్యం న్యూస్) :** మండలంలోని పెదరావూరు జిల్లా పరిషత్ హై స్కూల్, తెనాలిపట్టణంలోని చెంచు రామానాయుడు మున్సిపల్ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు రోటరీ క్లబ్ తెనాలి వైకుంటపురం ఆధ్వర్యంలో శుక్రవారం ఈదర రామారావు చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు ఈదర వెంకట పూర్ణ చంద్, కెన్యాలో స్థిరపడిన పెదరావూరు వాసి కొత్తపల్లి కృష్ణమోహన్ ఆర్థిక సహాయముతో 175 మందికి కళ్ళజోళ్ళు పంపిణీ చేసారు.ఈకార్యక్రమంలో రోటరీ అధ్యక్షుడు నల్లూరి వెంకటేశ్వరరావు, రోటరీ ఇమిడియెట్ ఫాస్ట్ ప్రెసిడెంట్ ఈదర శ్రీనివాసరావు, మల్లాది అర్జున్, పాలడుగు సురేంద్ర, రోటరీ సభ్యులు కనిగంటి మురళీకృష్ణ, ఆలపాటి కిరణ్ చౌదరి, వీరవల్లి శ్రీధర్, స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులతోపాటు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వితంతువులకు నూతన పెన్షన్ల పంపిణీ



**కొల్లిపర ఆగస్టు 1 (లక్ష్యం న్యూస్) :** మండలంలోని వల్లభాపురం,శివలూరు గ్రామలలో శుక్రవారం వితంతువులకు నూతన పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ వంగా సాంబి రెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు లంకిరెడ్డి రామకృష్ణారెడ్డి, బోట్ల శ్రీరాముల రెడ్డి, కొమ్మారెడ్డి గోపిరెడ్డి, ఆరిగ పూర్ణచంద్రారెడ్డి, కొండా జయప్రకాశ్ రెడ్డి, కొండా కృష్ణారెడ్డి, పిల్లి సునీల్ కుమార్, తలకాయల రవికుమార్, పఠావంతులు శేషగిరిరావు కరేటి గోపి ఆంజనేయులు పాల్గొని నూతన పెన్షన్లను లబ్ధిదారులకు అందజేశారు.

## వేపకంపల్లి ఎంపీటీసీ ఉప ఎన్నికకు రెండు నామినేషన్లు



**ఆగస్టు01,కారంపూడి.( లక్ష్యం న్యూస్) :** కారంపూడి మండలం, వేపకంపల్లి ఎంపీటీసీ స్థానానికి జరనున్న ఉప ఎన్నికల్లో భాగంగా శుక్రవారం రెండు నామినేషన్లు దాఖలైనట్టు సంబంధిత అధికారి జిల్లా నీటి యాజమాన్య సంస్థ డైరెక్టర్ సిద్ధ లింగమూర్తి పేర్కొన్నారు. గతంలో వైఎస్సాసీపీ మద్దతుదారురాలు కొక. అక్కమ్మ ఎంపీటీసీగా ఎన్నికయ్యారు. ఆమె అనార్యోగంతో మృతి చెండటంతో వేపకంపల్లి ఎంపీటీసీ స్థానానికి ఉప ఎన్నిక వచ్చింది . ఇందులో భాగంగా శుక్రవారం టీడీపీ మద్దతుదారు బొల్లినేడి కనకదుర్గ (శ్రీనివాసరావు ), బుల్నేడి హైమావతి నామినేషన్ వేసినట్లు ఆయన తెలిపారు. అనంతరం సిద్ధ లింగమూర్తి మాట్లాడుతూ కారంపూడి మండలంలో ఎంపీటీసీ ఎన్నికకు ఇద్దరు మాత్రమే నామినేషన్ వేయడం జరిగింది అని తెలిపారు. వారి వద్ద నుండి నామినేషన్ పత్రాలు స్వీకరించినట్లు తెలిపారు.

## సమాజంలో అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### - నూతన వితంతు పింఛన్లను పంపిణీ చేసిన నగర మేయర్



**విశాఖపట్నం, లక్ష్యం ప్రతినిధి ఆగస్టు 01:** సమాజంలో అన్ని వర్గాల సంక్షేమము, అభివృద్దే కూటమి ప్రభుత్వ లక్ష్యమని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన 8వ జోన్ 96వ వార్డు పరిధిలోని దుర్గా ఆదర్శనగర్ లో నూతన వితంతు పింఛన్లు తోపాటు వృద్దులు, దివ్యాంగులకు ప్రభుత్వ సామాజిక పింఛన్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ సమాజంలో పేద, బలహీను వర్గాల కష్టాలను ముఖ్యంగా దివ్యాంగులు, వృద్ధులు, వితంతువుల కష్టాలను తగ్గించి వారికి గౌరవప్రదమైన జీవితాన్ని పొందేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రతినెలా ఒకటవ తేదీన సామాజిక పింఛన్లను పంపిణీ చేస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ప్రతీ ఒక్కటి హామిని అంచలంచలుగా అమలు చేస్తుందని అందులో భాగంగా ఆగస్టు 15వ తేదీ నుండి రాష్ట్రంలోని మహిళలందరికీ ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తుందని తెలిపారు. అలాగే 96వ వార్డు దుర్గ ఆదర్శనగర్ లో వితంతు పింఛన్లను పంపిణీ చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఏపీడి చిరంజీవి, వార్డు తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్, టిడిపి నాయకులు ఆళ్ల రమేష్, కిల్లి రమేష్, పీలా జితేంద్ర, వానపల్లి నర్సింగరావు, మహేష్, పవన్ పుత్ర, పెంటకోట శ్రీను, వెల్ఫేర్ కార్యదర్శి ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల కళ్ళల్లో ఆనందం చూసేందుకే ఒకటో తేదీ నాడే నూరు శాతం పెన్షన్ల పంపిణీ పూర్తి చేస్తున్నారు

### మంత్రి నారా లోకేష్ సూచనలతో సకాలంలో పెన్షన్లు మంజూరు

### మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్

మంగళగిరి ఆగస్టు 01(లక్ష్యం న్యూస్)మంజూరైన కొత్త పింఛన్లు అందజేత

కూటమీ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలకు సమ ప్రాధాన్యత ఇస్తున్నారని మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ జవ్వాది కిరణ్ చందు అన్నారు. పెదవడ్లపూడి గ్రామంలో శుక్రవారం నూతనంగా మంజూరైన 23 మందికి పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ లకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియ జేశారు. ముఖ్య అతిథిగా హాజరై పెన్షన్లను పంపిణీ చేసిన కిరణ్ చంద్ మాట్లాడుతూ, పేదలకు ఆర్థిక స్వావలంబన చేకూర్చే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ లు అనేక సంక్షేమ పథకాలను



ప్రవేశపెడుతున్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్లో ప్రస్తుతం ₹4,000, ₹6,000, ₹10,000, ₹15,000 పెన్షన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశేనని, కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలోనే ఈ తరహా పెన్షన్ పంపిణీ జరుగుతోందని అన్నారు. సంవత్సరానికి ₹34,000 కోట్లు పెన్షన్ల కోసం పంచుతున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశని తెలిపారు. భర్త చనిపోయిన మహిళలకు ₹1,09,000 స్పౌజ్ పెన్షన్లు ఇస్తున్నామని, గతంలో 18 నుంచి 24 సంవత్సరాల మధ్య భర్త చనిపోయిన వారిని ప్రభుత్వం పట్టించుకోలేదని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ సమస్యలను పరిష్కరించి, ₹1,09,000 కుటుంబాలకు కొత్తగా పెన్షన్లు అందిస్తున్నామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 64 లక్షల కుటుంబాలకు పెన్షన్లు పంపిణీ చేస్తున్నామని, ₹4,000, ₹6,000, ₹10,000, ₹15,000 ఇంటికి చేరడంతో లబ్ధిదారుల కళ్ళలో ఆనందం కనిపిస్తోందని అన్నారు. ముఖ్య మంత్రి నారా లోకేష్ కృషి వల్లే తమకు పెన్షన్లు అందుతున్నాయని, తమ జీవితాల్లో కష్టాలు పోయి సంతోషంగా ఉన్నామని ప్రజలు చెబుతున్నారని వివరించారు. ఈ పెన్షన్ల వల్ల వృద్ధులు, వికలాంగులకు గౌరవం పెరిగిందని, ఎవరి మీదా ఆధారపడకుండా జీవనం సాగించే అవకాశం కలిగిందని తెలిపారు. సచివాలయ ఉద్యోగులు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి ఒకటో తేదీన పెన్షన్ నగదును పంపిణీ చేస్తున్నారని పేర్కొన్నారు. వారి కళ్ళల్లో ఆనందాన్ని నింపుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదల రమేష్ బాబు, అన్నే చంద్రశేఖర్, యామినేని సుధాకర్, కతారి సాంబయ్య, మొద్దుకూరి రమేష్ బాబు, జాలాది సందీప్, షేక్ బాజీ, చింతల ఏడుకొండలు, ఉల్లంగి శ్రీనివాసరావు, పావులూరి కోటేశ్వరరావు, పట్రా శ్రీనివాసరావు, బొర్రా శ్రీకాంత్, గుడిమెట్ల మల్లేశ్వరరావు, కొప్పాక ఓంకార్, షేక్ బాజీవలి, రహంతుల్లా, గ్రామ సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు..

# వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ నిర్మాణానికి స్థల పరిశీలన .

### - జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ .

విశాఖపట్నం, ప్రతినిధి ఆగస్టు 01:కంద్ర ప్రభుత్వ నిధులతో వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ నిర్మించేందుకు స్థల పరిశీలన చేయడం జరిగిందని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మధురవాడ లోని కొమ్మాది జంక్షన్ ఆంధ్ర బ్యాంకు కాలనీ వెనుక , అలాగే ముడసర్లోవ ప్రాంతంలోని పైనాపిల్ కాలనీ లో స్థలాలను జీవీఎంసీ అధికారులతో కలిసి పరిశీలించారు.

సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విశాఖలో మూడు వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్స్ నిర్మించేందుకు నిధులు సమకూర్చిందని వీటిని మధురవాడ, ముడసర్లోవ ,గాజువాక లోని ఆటో నగర్ లో నిర్మించేందుకు స్థల సేకరణ చేయడం జరుగుతుందన్నారు. గ్రేటర్ విశాఖ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్



ఆధ్వర్యంలో వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్స్ నిర్మాణం చేపట్టన్నారని తెలిపారు. అందులో భాగంగా లోని ముడసర్లోవ పైనాపిల్ కాలనీ, మధురవాడ కొమ్మది జంక్షన్ ఆంధ్ర బ్యాంక్ కాలనీ వెనక ప్రాంతాలలో స్థల పరిశీలన చేయడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ లో ఎంతమంది ఉన్నారని కమిషనర్ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. బిల్డింగ్ నిర్మించేందుకు స్థలము, నిర్మాణ నమూనా ,తదితర అంశాలను ఇంజనీరింగ్ అధికారులు కమిషనర్ కు వివరించారు.

ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ కె.కనకమహాలక్ష్మి, పర్యవేక్షక ఇంజనీరు కె వి ఎన్.రవి, డీసీపీ హరిదాస్ సర్వేయర్ ప్రభాకర్, స్మార్ట్ సిటీ కార్పొరేషన్ మేనేజర్ ఆనంద్, వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ డిస్ట్రిక్ట్ మేనేజర్ విమల, హాస్టల్ వార్డెన్ ఎం.ఎస్. లక్ష్మీ పాల్గొన్నారు.

### ఉద్యోగ విరమణ పొందిన నరసరావు పేట డీఎస్పీ కి ఘన సన్మానం.




నరసరావుపేట ఆగస్టు 1 (లక్ష్యం న్యూస్):: "మీరు భావితరాలకు ఆదర్శం – మీ సేవలు భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకం." అనే సంకల్పంతో, పోలీస్ శాఖలో దీర్ఘకాలం పాటు సేవలందించి ది.(31.07.2025) ఉద్యోగ విరమణ పొందిన నరసరావు పేట డీఎస్పీ కే.నాగేశ్వర రావు ని సత్కరించడం జరిగింది. జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఈ సన్మాన కార్యక్రమం జరగగా, జిల్లా ఎస్పీ కంచి.శ్రీనివాస రావు, ఐపిఎస్ పూలమాలలు, దుశ్శాలువాలతో సత్కరించి, సేవల పట్ల గౌరవాన్ని తెలిపి, ఉద్యోగ విరమణ పొందిన డీఎస్పీ సేవలను ప్రశంసించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గతంలో ఉన్న నక్సలిజం, రవాణా సౌకర్యాల కొరత, ఇతర సవాళ్ల మధ్య ఎంతో నిబద్ధతతో విధులు నిర్వహించారని తెలిపారు ఈ సేవల వెనుక కుటుంబ సభ్యుల త్యాగం, సహకారం ఎంతో ఉంది అని అభినందించారు. "మీరు అందించిన సేవలు భావితరాలకు ఆదర్శంగా నిలుస్తాయి". దేవుడు మీకు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని, మీ శేష జీవితం సుఖసంతోషాలతో గడపాలని కోరుకుంటున్నాను" అని ఎస్పీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు అడ్మిన్ ఎస్పీ జెవి. సంతోష్, ఏ ఆర్ అడిషనల్ ఎస్పీ వీ.సత్తి రాజు, ఏ ఆర్ డి.ఎస్.పి మహాత్మా గాంధీ రెడ్డి , మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి ఎం.వెంకట రమణ , ఇతర పోలీసు అధికారులు మరియు పల్నాడు జిల్లాపోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ %౦%. మాణిక్యాల రావు ,పోలీసు సిబ్బంది హాజరు అయినారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను అందజేసిన ఎమ్మెల్యే పి.గణబాబు





గోపాలపట్నం లక్ష్యం ప్రతినిధి ఆగస్టు 01::పశ్చిమ నియోజకవర్గం 52 వ వార్డు కరాస నుంచి ప్రియాంక కాలనీ, గౌరీ నగర్, గణేష్ నగర్, అంబేద్కర్ నగర్, శాంతినగర్ వరకు ఉన్న సచివాలయ సంబంధించి లిపెన్షన్ లబ్ధిదారులు కు ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించి వారందరికీ లినెలవారి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను అందజేసిన మన ప్రియతమ నాయకులు ప్రభుత్వ విప్ పి. గణబాబు అదేవిధంగా లిఈనెల 12 మందికి నూతనంగా భర్త చనిపోయి న భార్యలకు వితంతు పెన్షన్ అందజేయడం జరిగింది.

91 , 92 వార్డ్ లో నెలవారి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను అందజేసిన ప్రభుత్వ విప్ పి. గణబాబు తనయుడు టీడీపీ యువనేత మౌర్య సింహ నూతన వితంతు పెన్షన్లి లు కూడా అందజేసారు.

ఈ కార్యక్రమంలో జూన్ 5 జేడీ సి రాములి ఏ.పి.డి కృపానందం 52 వార్డు అధ్యక్షులు,వై తిరుమల రావు, 92 వార్డ్ ఇంచార్జ్ దాడి రమేష్ నాయుడు , 91 వార్డ్ ప్రెసిడెంట్ నరిపిన్ని సత్తిరాజు , నరవ అనూష , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకు మహంతి చంద్రశేఖర్, వార్డు సెక్రటరీ పాల శ్రీను, బలబద్ర రాజు, ఆడారు భాస్కర్, గణపతి రావు, తమ్మి నాయుడు, సూర్యనారాయణ, పట్నాల అరుణ్ , సరస్వతమ్మ, పొడుగు కృష్ణవేణి, పిడుగు మంగ లక్ష్మి , అలజంగి శ్రీను , పొరమరశెట్టి ప్రసాద్ , వెంకటలక్ష్మి, ఏమంది శ్రీనివాస్,బాబీ, సాయి మొదలగు నాయకులు, అధికారులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు

### జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్



అనకాపల్లి (కలెక్టరేట్ ) లక్ష్యం ప్రతినిధి ఆగష్టు 01: ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించడానికి పకడ్బందీ ఏర్పాట్లను చేయాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ శాఖల జిల్లా అధికారులతో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ మేరకు కలెక్టర్ మాట్లాడుతూ గత ఏడాది నిర్వహించిన మాదిరిగా అనకాపల్లి స్థానిక నాలుగు కూడలి వద్ద ఉన్న ఎన్టీఆర్ మైదానంలో నిర్వహించాలని చెప్పారు. స్వాతంత్ర సమరయోధుల కుటుంబాలను వేడుకలకు ఆహ్వానించి సత్కరించాలని సూచించారు. అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేసి విజయవంతంగా స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలను నిర్వహించాలని చెప్పారు. అంతరాయం లేకుండా విద్యుత్తు సరఫరా చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. వేడుకలకు హాజరయ్యే అధికారులకు, అతిథులకు, ప్రజాప్రతినిధులకు విద్యార్థులకు తాగు నీటి సౌకర్యం కల్పించాలని గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలపై స్టాల్సు ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలపై వివిధ శాఖల సంబందించిన శకటాల ప్రదర్శన చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డి ఆర్ ఓ వై. సత్యనారాయణ రావు , జిల్లా అదనపు ఎస్పీ (క్రైమ్ ) ఎల్.మోహన్ రావు, అనకాపల్లి, నర్సీపట్నం ఆర్డీఓలు షేక్ అయిషా, వి వి రమణ, జిల్లా విద్యా శాఖ అధికారి గిడ్డి అప్పారావు నాయుడు, జిల్లా ఇంటర్మీడియట్ శాఖ అధికారి వినోద్ బాబు, జిల్లా అగ్ని మపక, రవాణా శాఖ అధికారులు వెంకటరమణ, మనోహర్, జిల్లా పంచాయతీ అధికారి సందీప్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. హైమావతి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి మోహన్ రావు, జిల్లా ఎక్సయిజ్ శాఖ అధికారి వి. సుదీర్, డ్వమా, డి ఆర్ డి ఏ, గృహ నిర్మాణ పథక సంచాలకులు పూర్ణిమ దేవి, శచి దేవి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

### నేడు ముటుకూరులో అన్నదాత సుఖీభవ

### రైతుల ఖాతాలో రూ. 26.18 కోట్ల నగదు జమ

### ఎమ్మెల్యే జూలకంటి చేతులమీదిగా చెక్కు అందజేత ..!

వెల్దుర్తి : ఆగస్టు 01 శుక్రవారం ( లక్ష్యం న్యూస్)సూపర్ సిక్స్ హామీలో ఒకటైన అన్నదాత సుఖీభవ పథకం అమలు కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం శనివారం రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయనున్నది. ఈ నేపథ్యంలో మాచర్ల నియోజకవర్గ స్థాయిలో దుర్గి మండలం, ముటుకూరు గ్రామంలో అన్నదాత సుఖీభవ పథకం అమలు కార్యక్రమాన్ని వ్యవసాయశాఖ అధికారులు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి హాజరుకానున్నారు. నియోజకవర్గం వ్యాప్తంగా అన్నదాత సుఖీభవ పథకం అర్హులైన దాదాపు 38 వేల 835 మంది రైతులకు సుమారుగా రూ. 27.18 కోట్లను వారి బ్యాంకు ఖాతాలలో జమచేయనున్నది కూటమి ప్రభుత్వం. కావున రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చి.., కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి శుక్రవారం పిలుపునిచ్చారు

### ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు చేతులు మీదగా లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం



విశాఖపట్నం, లక్ష్యం ప్రతినిధి ఆగస్టు 01::ఉత్తర నియోజకవర్గంలోని 43వ,45వ వార్డుల పరిధి లోని అక్కయ్యపాలెం, సోనియా గాంధీ నగర్ ప్రాంతాల్లో "ఎన్టీఆర్ భరోసా" సామాజిక భద్రత పింఛన్లను లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి స్వయంగా పంపిణీ చేశారు బీజేపీ ఫ్లోర్ లీడర్, ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే పి. విష్ణు కుమార్ రాజు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పింఛన్లు ప్రజల హక్కుని ప్రభుత్వం సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు ఈ మధ్య కాలంలో భర్త చనిపోయిన వితం తువులు వంటి లబ్ధిదారు లకు న్యాయమైన గౌరవంతో సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు కార్యక్రమంలో జోనల్ కమిషనర్ రాము, ఏపీడీ సత్యవతి,వార్డు కార్పొరేటర్లు హనూక్,ఉషాశ్రీ, మాజీ ఎమ్మెల్సీ రామారావు, ఉషా కిరణ్,ముత్యాల నాయుడు,మోహన్,జగదీష్, నాగరాజు,రఘు,నూకరాజ్, త్రినాథ్,రాజు,శంకర్ రావు, ఆశీర్వాదం సౌజన్య తది తరులు పాల్గొన్నారు కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని సహ కరించారు.

### గీత దాటితే వేటు తప్పదు

### ఎంపీపి పదవి ఇస్తామని ఎవరికీ మేము చెప్పలేదు

### గాడిపత్రి. పూర్ణయ్య రమాదేవి ఆరోపణల పై స్పందించిన మండల టీడీపీ అధ్యక్షులు గోళ్ల. సురేష్ యాదవ్



(లక్ష్యం ప్రతినిధి కారంపూడి)ఎంపీపి పదవి గాడిపత్రి. రమాదేవి పూర్ణయ్యలకు ఇస్తామని పార్టీ కాని మాచర్ల ఎమ్మెల్యే కాని ఎటువంటి హామీ ఇవ్వలేదని కారంపూడి మండల టీడీపీ అధ్యక్షులు గోళ్ల. సురేష్ యాదవ్ అన్నారు. శుక్రవారం అయన ఫోన్ ద్వారా మీడియాతో మాట్లాడుతూ పదవుల విషయం పార్టీ అంతర్గత విషయమని ఏమైనా సమస్యలు ఉంటే పార్టీ సమావేశాలలో చర్చించుకోవాలే కాని పార్టీ పరువును బజారుపాలు చేస్తే సాహించేది లేదని అయన అన్నారు. పేటసన్నేగండ్ల ఎంపీటీసీ గాడిపత్రి. రమాదేవి పూర్ణయ్య పార్టీ తనను మోసం చేసిందని చెప్పటం హాస్యాస్పదమని తెలుగుదేశంపార్టీ అంటేనే క్రమశిక్షణ కలిగిన పార్టీ అని గతంలో ఎంపీటీసీగా ఉన్న గాడిపత్రి. రమాదేవి పూర్ణయ్యను వైస్ ఎంపీపి చేసింది. మాచర్ల ఎమ్మెల్యే బ్రాహ్మానందరెడ్డి తెలుగుదేశం పార్టీ కదా అని అయన పూర్ణయ్యను ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ పై నాయకుల పై నిరాధారమైన ఆరోపణలు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా తెలుగుదేశంపార్టీ కారంపూడి మండల అధ్యక్షులు హేచ్చరించారు.

# నాకాబందీలో 100 బైకులు 8 ఆటోలు సీజ్

తెనాలి ఆగస్టు 01(లక్ష్యం న్యూస్) పట్టణలో గురువారం రాత్రి ఏడు గంటల ప్రాంతాల్లో తెనాలి నలువైపులా గంటపాటు నిర్వహించిన నాకబంది, వాహనాల చెకింగ్ కార్యక్రమంలో ఎలాంటి లైసెన్సు లేని చట్ట విరుద్ధంగా ఉన్న 100 బైకులు 8 ఆటోలు పట్టుకున్న నేపథ్యంలో ఆ వాహనాల యజమానులకు శుక్రవారం ఉదయం కౌన్సిలింగ్, అవగాహనను డీఎస్పీ బి. జనార్దన రావు నిర్వహించారు. ఎటువంటి లైసెన్స్ లేని వాహనాలని కోర్టుకు పెడతామని ఈ సందర్భంగా డిఎస్పి తెలిపారు.నెంబరు ప్లేట్లు లేకుండా తిరిగే వాహనాలు, ముగ్గురితో రైడింగ్ చేసే బైక్ లు, మద్యం తాగి నడిపే వాహన చోదకులు, సెల్ఫోన్ డ్రైవింగ్ చేసేవారిని పట్టుకోవడం జరిగిందని చెప్పారు. వీరిలో సక్రమమైనటువంటి లైసెన్సులు కలిగి ఉన్న వాటికి ఫైన్ వేసి తొలి తప్పుగా వదిలేయడం జరుగుతుందని, ఎలాంటి ఆధారాలు లేని బైకులు కోర్టులో పెడతామని డిఎస్పి జనార్దన రావు తెలియజేశారు. ఇటువంటి కార్యక్రమాల్ని తరచూ నిర్వహిస్తామని డిఎస్పి వాహన చోదకుల్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐ రమేష్ బాబు ఎస్సైలు పాల్గొన్నారు.

# వందరోజుల ప్రణాళిక కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ చంద్రశేఖర్




జిన్నారం ఆగస్టు 01 (లక్ష్యం ప్రతినిధి)పురపాలకసంఘము బొల్లారం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 61వ రోజున 100 రోజుల కార్యాచరణ స్పెషల్ ఆఫీసర్ చంద్ర శేఖర్ మరియు కమీషనర్ బి. కిషన్ మున్సిపాలిటీ పరిధి లోని వివిధ వార్డుల్లో జరుగుతున్న పరిశుభ్రత కార్యక్రమాలను పర్యవేక్షించడం జరిగింది మరియు కాలనీ వాసులకు తడి పొడి చెత్త పై అవగాహన, స్వచ్ఛ్ ఆటో చెత్త స్వీకరణ పరిశీలంచటం జరిగింది.మున్సిపాలిటీ పరిధిలో ఉన్న కాలనీలల్లో శుక్రవారం– పొడి రోజు కార్యక్రమం లో భాగంగా వర్షాకాలపు సీసనల్ వ్యాధులను అరికట్టడానికి అవసరమైన అవగాహన కల్పించటం జరిగింది. మున్సిపల్ వార్డు ఆఫీసర్స్ ద్వారా చేయబడతున్న భువన్ సర్వే జియో ట్యాగింగ్ సర్వే పనులు పర్యవేక్షించటం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ బి కిషన్ ఎం ఈ రెవెన్యూ ఆఫీసర్ , మేనేజర్ వార్డ్ ఆఫీసర్స్ మరియు మునిసిపల్ సిబ్బంది పాల్గొనడం జరిగినది.

# వడ్డెర్ల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

### వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లే ఈశ్వరరావు

గుంటూరు, ఆగస్టు 1 (లక్ష్యం ప్రతినిధి) : రాష్ట్రంలోని వడ్డెర్ల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర్ల కార్పొరేషన్ చైర్మన్ మల్లే ఈశ్వరరావు పునరుద్ఘాటించారు. ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్న వడ్డెర్లను వివిధ రూపాల్లో ఆదాయ మార్గాలను సూచించే విధంగా వివిధ రంగాల్లో చేయూత ఇచ్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబనాయుడు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. శుక్రవారం నల్లపాడు విజయ్ కాటన్ వడ్డెర కాలనీలోని వడ్డే రఘవయ్యకు రేషన్ డీలర్ షాపును ముఖ్యమంత్రి చంద్రబాబు, స్థానిక ఎమ్మెల్యే బుర్ల రామాంజనేయులు సిఫార్సులతో మంజూరు చేయడాన్ని ఆయన స్వాగతించారు. వడ్డే రాఘవయ్యను ఆర్థికంగా ఆదుకోవడానికి వడ్డెర్ల కార్పొరేషన్ రికమండేషన్స్‌ను పరిగణలోకి తీసుకొని ఎమ్మెల్యే రామాంజనేయులు ముఖ్యమంత్రి దృష్టికి తేవడంతో తక్షణమే రాష్ట్ర పౌరసరఫరాలశాఖ ద్వారా రేషన్ డీలర్ షాపును మంజూరు చేశారని చైర్మన్ మల్లే ఈశ్వరరావు అన్నారు. ప్రభుత్వానికి ఎటువంటి అపవాదు రాకుండా.. నీతీ నిజాయితీతో రేషన్ షాపును నిర్వహించాలని, నిరుపేదల ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ధేశించిన ఫలాలను అందేలా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలో రైస్ మాఫియాను అరికట్టడంలో ముఖ్యమంత్రి, పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చేస్తున్న కృషిని ముక్తకంఠంతో అభినందించడంతో పాటు... అటువంటి వాటిని నిరోధించడానికి ప్రతీ ఒక్కరూ కంకణబద్ధులై ఉండాలని ఈశ్వరరావు స్థానికులకు పిలుపునిచ్చారు. నల్లపాడు విజయ్ కాటన్ వడ్డెర కాలనీలో ఏర్పాటు చేసిన వడ్డే రాఘవయ్య రైస్ డీలర్ షాపు ప్రారంభోత్సవ కార్యక్రమంలో నల్లపాడు కాలనీ ప్రజలు, స్థానికి కూటమి నేతలు..అధికారలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వడ్డే రాఘవయ్యను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లే ఈశ్వరరావు అభినందించారు.






# ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పేదలకు కొండంత అండ

### శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య

చీరాల ఆగస్టు 1( లక్ష్యం న్యూస్) ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ పథకం పేదలకు కొండంత అండగా ఉపయోగపడుతుందని శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య అన్నారు. శుక్రవారం స్థానిక రూరల్ మండలం దేవాంగపురి గ్రామా పంచాయితీ ,అయోధ్యనగర్ లో అధికారులు ,సిబ్బందితో కలిసి పింఛన్లు పంపిణీ చేసిన సందర్భంలో మాట్లాడారు. ఎమ్మెల్యే స్వయంగా లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి ఫించన్‌లు పంపిణీ చేయడం జరిగింది. ఇదే క్రమంలో వేటపాలెం మండలం పందిళ్ళపల్లి గ్రామంలో సచివాలయం 2 నెహ్రూ బొమ్మ ప్రాంతంలో ,చీరాల మున్సిపాలిటీ పరిధిలోని 21వ వార్డు గణపతి టవర్స్ సమీపంలోని పలువురు లబ్ధిదారులకు ఎమ్మెల్యే పెన్షన్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా పేదరికం లేని సమాజమే కుటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు . సంపదను సృష్టించి, పేదలకు పంచుతామని వెల్లడించారు. గత ప్రభుత్వం మాదిరిగా అబద్ధాలతో కాలం గడపబోమని కష్టాల్లో ఉన్న ప్రజలను ఆదుకోవడమే ధ్యేయంగా పని చేస్తామని చెప్పారు. "పింఛన్లు తీసుకున్న లబ్ధిదారులు, ప్రజలు అవసరమైన సమయంలో కూటమి ప్రభుత్వానికి ,సీఎం చంద్రబాబుకి మద్దతుగా నిలవాలన్నారు. ఆర్థిక అసమానతలు లేని సమాజ స్థాపనకు కూటమి సర్కార్ పి 4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. జగన్ అండ్ కో రాష్ట్రంలో డెవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. జగన్ మళ్లీ అధికారంలోకి వస్తామని పగటి కళలు కంటున్నారని.. వైసీపీ అధికారంలోకి వచ్చేది ఏమి లేదని ఎద్దేవా చేశారు. అసలు మద్యంపానం నిషేధిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన వైసీపీ ,,నేడు అదే మద్యంపాలసీలో వేలకోట్ల అవినీతికి తెరలేపి,,,తద్వారా ప్రజాధనాన్ని లూటీ చేయిందన్నారు. ఈ క్రమంలోనే లిక్కర్ స్కామ్ లో వైసీపీ నేతలతో పాటుగా అందుకు సహకరించిన అధికారులు కూడా జైళ్ల పాలవుతున్నారని అన్నారు. సంక్షేమం ఇవ్వలేదనేవారు కళ్లుంటే చూడాలని,, మనసుంటే ఆలోచించాలన్న ఎమ్మెల్యే ,,, ఎవరైనా వచ్చి ఏమిచ్చారని అడిగితే ప్రజలు ,లబ్ధిదారులు కూటమి అందిస్తున్న సంక్షేమ ఫలాల గూర్చి ధైర్యంగా చెప్పి నిలదీయాలన్నారు .

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మద్దులూరి గౌరీ అమర్నాథ్, కూటమి నాయకులు, అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# భూ సంబంధిత సమస్యల పరిష్కారమే లక్ష్యం

### ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడవలసిన బాధ్యత రెవెన్యూ అధికారులదే

### రీ-సర్వే పనులు సమర్థవంతంగా నిర్ణీత గడువులోగా పూర్తిచేయాలి

### క్రమబద్ధీకరణలో అర్హులైన వారికి పట్టాలు

### సర్వే సెటిల్‌మెంట్ అండ్ ల్యాండ్ రికార్డ్స్, అడిషనల్ డైరెక్టర్:: ఆర్.గోవిందరావు




విశాఖపట్నం, లక్ష్యం ప్రతినిధి ఆగస్టు1: ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడవలసిన బాధ్యతతో పాటు భూ సంబంధిత సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని సర్వే సెటిల్‌మెంట్ అండ్ ల్యాండ్ రికార్డ్స్, అడిషనల్ డైరెక్టర్ ఆర్.గోవిందరావు తెలిపారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ వీసి సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ తో కలిసి అందరికీ ఇండ్లు, రీ - సర్వే, ఆక్రమిత భూముల క్రమబద్ధీకరణ, పీజీఆర్ఎస్, ఎస్సీ బర్రియల్ గ్రౌండ్స్ , కుల ధృవీకరణ పత్రాల జారీ తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో సర్వే సెటిల్‌మెంట్ అండ్ ల్యాండ్ రికార్డ్స్ అడిషనల్ డైరెక్టర్ ఆర్.గోవిందరావు మాట్లాడుతూ. భూముల రీ-సర్వేను వేగవంతం చేసేందుకు గ్రామ మరియు మండల సర్వేయర్లు, రెవెన్యూ అధికారులు, డిప్యూటీ తహాశీల్దార్లు మరింత ఉత్సాహంగా పనిచేయాలన్నారు. అలాగే రీ-సర్వే ప్రక్రియలో ప్రభుత్వ, ప్రైవేటు భూముల నిర్ధారణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. భూముల రీసర్వే ప్రక్రియ పూర్తికావాలనే లక్ష్యంతో అందరూ పనిచేయాలన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థలో వచ్చిన వినతులను పరిష్కరించేందుకు ఆయా శాఖల అధికారులు, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పీజీఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత కల్పించి పరిష్కారం చేయాలన్నారు. దరఖాస్తుదారుని సమస్య పరిష్కారం కాకపోతే దానికిగల కారణాలను అర్జీదారునకు క్షుణ్ణంగా స్వయంగా వివరించాలని కోరారు.అర్హులైన ప్రతి పేదవానికి సొంతిల్లు ఉండేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఇళ్లు లేని వారిని గుర్తించి అర్హులైన వారందరికీ ఇళ్లు మంజూరుకు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. తహాశీల్దార్లు లే అవుట్ లను పరిశీలించాలని అన్నారు. గతంలో ఇంటి స్థలం మంజూరైనప్పటికీ ఎటువంటి ఇంటి నిర్మాణం చేపట్టకపోతే వారికి 3 సెంట్లు మంజూరు చేయాలన్నారు. ఎటువంటి వివాదాలు లేని ప్రభుత్వ ఆక్రమిత భూముల క్రమబద్ధీకరణ పై ప్రజలలో ఎక్కువగా అవగాహన కల్పించి ప్రజలకు లబ్ధి చేకూర్చాలని అన్నారు. ఆక్రమిత ప్రభుత్వ భూమిలో ఇల్లు తప్పక నిర్మించి ఉండాలని ఆయన అన్నారు. ఇది ప్రజల సంక్షేమ కార్యక్రమమని ఆయన చెప్పారు.

లికుల ధృవీకరణ పత్రం అందరికీ మంజూరు చేయాలని కోరారు. భూ హక్కు పుస్తకాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి పాతది తీసుకొని కొత్తది అందించాలని సూచించారు. ఎస్సీ బర్రీయల్ గ్రౌండ్స్ కోసం స్థలాలు పరిశీలించి మంజూరు చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కె. భవాని శంకర్, భీమిలి ఆర్డీవో సంగీత్ మహదుర్, ఏడి సర్వే శాఖ కె. రాజారావు, మండల తహాశీల్దార్లు, డిప్యూటీ తహాశీల్దార్లు, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.





## పిసినికాడ గ్రామం లో పించన్లు పంపిణి చేసినకలెక్టర్ ::విజయ కృష్ణన్

అనకాపల్ల, లక్ష్యం ప్రతినిధి ఆగస్టు01:పేదల సేవలో భాగంగా జిల్లాలో పంపిణీ చేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు సక్రమంగా, సకాలంలో పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం కలెక్టర్ విజయ క్రిష్ణన్ అనకాపల్లి మండలం పిసినికాడ గ్రామం లో వృద్ధాప్య, వితంతు, అభయహస్తం సామాజిక పించన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పిసినికాడ గ్రామంలో నేరుగా లబ్దిదారుల ఇంటికి వెళ్లి కోయిలాడ సత్యవతి, మల్ల.సూర్యకాంతం లకు వితంతు, వృద్ధాప్య పింఛన్లు, పీలా . నాగరత్నం నకు వితంతు అభయ హస్తం పింఛను అందజేశారు.ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ లబ్దిదారులతో మాట్లాడుతూ ప్రతినెల ప్రభుత్వం అందిస్తున్న పింఛన్ డబ్బులు పూర్తిగా అందుతున్నాయా, పింఛన్లు సకాలములో అందజేస్తున్నారా? అందజేస్తున్నపుడు సచివాలయం సిబ్బంది డబ్బులు ఏమైనా అడుగుతున్నారా? వంటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పింఛను అందుకున్నప్పుడు డబ్బులు లెక్క సరిచూసుకోవాలని అన్నారు. లబ్దిదారులు పింఛన్ల పంపిణీ ప్రక్రియపై సంతృప్తి, సంతోషం వ్యక్తం చేసారు. అనంతరం జిల్లా కలెక్టరు అధికారులతో మాట్లాడుతూ పింఛన్ల పంపిణీ తొలి రోజే శత శాతం పూర్తిచేయుటకు కృషిచేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ పథక సంచాలకులు కె.శచీదేవి, ఉప మండల అభివృద్ధి అధికారి ప్రసాద్ , తహసీల్దార్ ఏం .బి అప్పారావు , వార్డు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విశ్వహిందూ పరిషత్ ఉత్తరాంధ్ర జిల్లాల సమావేశాలు

గుంటూరు ఆగస్టు 1(లక్ష్యం న్యూస్)::ఆగస్టు 2,3వ తేదీల్లో విశ్వహిందూ పరిషత్ ఉత్తరాంధ్ర జిల్లా మరియు ఆపై స్థాయి కార్యకర్తలకు వార్షిక యోజన కార్యక్రమం ఏర్పాటు చేయబడిందని ప్రాంతీయ కార్యదర్శి భూపతి సుబ్బరాజు తెలియజేశారు ప్రధానంగా జిల్లాలోని పెదకాకాని మండలంలోని శ్రీ మల్లేశ్వరి స్వామి దేవస్థానం లోని కనకదుర్గ సేవా సదన్ లో ఈ కార్యక్రమాలు ఏర్పాటు చేయబడిందని తెలిపారు. ప్రధానంగా ఈ వార్షిక యోజన సమావేశంలో ఈ సంవత్సరం యువజన లక్ష్యాలు ఇతర అభివృద్ధి విషయాలు ప్రస్తావిస్తామని తెలిపారు. రెండు రోజులు పాటు నిర్వహించే ఈ మహాసభలో పలు అంశాలను చర్చిస్తామని తెలిపారు వచ్చేటప్పుడు కార్యకర్తలు పెన్ను కూడా తీసుకురావాలని కోరారు

## పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### -ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



వెల్దుర్తి: ఆగస్టు 01 శుక్రవారం ( లక్ష్యం న్యూస్ ) పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఉద్ఘాటించారు. శుక్రవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో నూతనంగా ప్రభుత్వం మంజూరు చేసిన స్పౌజ్ పింఛన్ లను లబ్ధిదారులకు ఆయన చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేయటమే ధ్యేయంగా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం పని చేస్తుందని, సూపర్ సిక్స్ పథకాలన్నీ ఎక్కడ ఆగకుండా అమలౌవుతున్నాయని ఆయన వెల్లడించారు. దార్శనికులు, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఇప్పటికే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత గ్యాస్, అందరికీ తాగునీరు వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజలకు సుపరిపాలన అందిస్తుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలుగురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేద మహిళ శ్రీదేవి కి వైద్య ఖర్చులకు 5000 ఆర్థిక సాయం చేసిన మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేశ్ కుమార్



విశాఖపట్నం, లక్ష్యం ప్రతినిధి ఆగస్టు 01: దక్షిణ నియోజక వర్గంలో మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ అందిస్తున్న సేవలు ఆదర్శనీయం. ఇదే కోవలో శనివారం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద మహిళ వైద్య ఖర్చులకు మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త రూ.5000 లు అందజేసి ఆపన్న హస్తం అందించారు. 37వ వార్డు రెల్లి వీధి అంబేద్కర్ ఫంక్షన్ హాల్ వద్ద నివాసముంటున్న ఇంటి శ్రీదేవి కి వాసుపల్లి సొంత నిధులతో 5000 అంద జేశారు ఆమె కొంత కాలంగా కడుపులో స్టోన్ ఏర్పడి యూరిన్ ఇన్ఫెక్షన్ సమస్యతో ఆసుపత్రిలో చేరే స్తోమత లేక ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు విషయం తెలుసు కుని స్థానిక కార్పొరేటర్ చెన్నా జానకి రామ్ స్థానిక వైఎస్ఆర్సిపి నేతలతో కలిసి ఆర్థిక సహాయం అందజేసి పరా మర్శించారు త్వరలో పేదలకు మంచి రోజులు వస్తాయన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి నాడు అందించిన పథకాలతో పేదల ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే శక్తి ఉండేదన్నారు. దక్షిణ నియోజకవర్గంలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేదల సంఖ్య అత్యధికంగా ఉందని, వీటితోపాటు వైద్యం విద్య కు ఉన్న ఆస్తులను తాకట్టు పెట్టుకునే పరిస్థితిలు రావడం బాధాకరమన్నారు. రానున్న వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వంలో ప్రజలకు మేలు జరుగుతుందని వాసుపల్లి ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో క్రిస్టియన్ మైనార్టీ సెల్ చైర్మన్ జాన్ వెస్లీ, జిల్లా బీసీ విభాగం అధ్యక్షుడు సనపల రవీంద్ర భరత్,37వ వార్డు అధ్యక్షుడు ఆకుల ఏసు,స్టేట్ నాయకుడు డేవిడ్ రాజు,37వ వార్డు ఇంచార్జి గనగళ్ల రామరాజు, వార్డు అధ్యక్షులు ముత్త బత్తుల రమేష్,పీతల వాసు, జిల్లా నాయకులు దైవ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ పర్యటనను విజయవంతం చేయండి.. అన్నం శ్రీనివాసరావు..

చిలకలూరిపేట ఆగస్టు1(లక్ష్యం న్యూస్): భారతీయ జనతా పార్టీ ఆఫీసు నందు జరిగిన బిజెపి ముఖ్య నాయకులు మరియు కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర ఓబిసి ఉపాధ్యక్షులు అన్నం శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఈనెల నాలుగవ తేది సోమవారం రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివిఎన్ మాధవ్ మొట్టమొదటిసారిగా పల్నాడు జిల్లా పర్యటనకు విచ్చేస్తున్న సందర్భంగా చిలకలూరిపేట నియోజకవర్గం నుండి కార్యకర్తలు ముఖ్య నాయకులు భారీగా తరలి వెళ్లాలని పివిఎన్ మాధవ్ పర్యటనను విజయవంతం చేయాలని పలు సూచనలు చేసినారు పల్నాడు జిల్లా నూతనంగా ఎంపిక కాబడిన కమిటీకి నియామక పత్రాలు అందజేసి, కార్యాచరణ నిర్దేశిస్తారు అని అన్నారు. అనంతరం పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించిన తరువాత పార్టీ ముఖ్య నాయకులతో సమావేశమై పల్నాడు జిల్లాలో పార్టీ అభివృద్ధి కి కార్యకర్తలుకు దశ దిశా నిర్దేశం చేస్తారు కావున భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు నరేంద్ర మోడీ అభిమానులు భారీగా తరలి వెళ్లాలని చర్చించినారు ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు పట్టణ మాజీ అధ్యక్షులు డి పుల్లయ్య ఉపాధ్యక్షులు అడుసుమల్లి వెంకటేశ్వరరావు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అన్నపురెడ్డి లక్ష్మణ్ ఆరో వార్డు మైనార్టీ నాయకులు షేక్ సుభాని పట్టణ ఓబీసీ అధ్యక్షులు కుప్పం కళ్యాణదుర్గారావు ఆఫీస్ సెక్రటరీ గుమ్మ బాలకృష్ణ ఓబీసీ సెక్రెటరీ జోలాపురం రాయుడు అన్నపురెడ్డి సుబ్బారావు పాటి మీద ఆంజనేయులు చిన్న బోయిన శ్రీనివాసరావు నల్లమల పేరయ్య యూత్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.